**102** **2020** **II**

Total No. of Questions – 16
Total No. of Printed Pages - 4

Regd. No. | | | | | | | | | | |

**Part - II**
**TELUGU, Paper – I**
**(Second Language)**

**Time : 3 Hours]** **[Max. Marks : 100**

గమనిక : ప్రశ్నపత్రం ప్రకారం సమాధానాలు వరుస క్రమంలో వ్రాయాలి.

**I.** ఈ క్రింది పద్యాలలో ఒక దానిని పాదభంగం లేకుండా పూరించి, ఆ పద్యానికి భావం వ్రాయండి. **1 × 6 = 6**

(1) ఓ సామీ ! యిటువంటి - - - - - - - నీకిందేటికే లింగమా !

(2) ఎన్నో యేండ్లు - - - - - - నిక్కంబిందు పాషాణముల్.

**II.** క్రింది ప్రశ్నలలో ఒక దానికి 20 పంక్తులలో సమాధానం వ్రాయండి. **1 × 6 = 6**

(1) ధర్మజునికి – ఇంద్రునికి శునకం విషయంగా జరిగిన చర్చను విశ్లేషించండి.

(2) 'కపాల మోక్షం' పాఠ్యభాగ సారాంశాన్ని వ్రాయండి.

**III.** క్రింది ప్రశ్నలలో ఒక దానికి 20 పంక్తులలో సమాధానం వ్రాయండి. **1 × 6 = 6**

(1) కందుకూరి వీరేశలింగం గారు పత్రికల ద్వారా సంఘ చైతన్యానికి చేసిన కృషిని వివరించండి.

(2) 'మాట తీరు' ప్రాముఖ్యాన్ని వివరించండి.

**IV.** క్రింది ప్రశ్నలలో రెండింటికి 15 పంక్తులలో సమాధానం వ్రాయండి. **2 × 4 = 8**

(1) 'కుంకుడాకు' కథా సారాంశాన్ని వ్రాయండి.

(2) 'అంపకం' పాఠ్య భాగ సారాంశాన్ని వ్రాయండి.

(3) 'రేఖ' పాత్ర ఆలోచనా విధానాన్ని విశ్లేషించండి.

(4) 'దహేజ్' కథలోని వివాహ సంప్రదాయాన్ని వివరించండి.

**V.** క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు వ్రాయండి. **2 × 3 = 6**

(1) ఎల్కొక్కటి సేత యొకటి యగుట చాల దోషము.

(2) ఓడ గిట్టిన మూలంబై లంకెనుండ జేసితి.

(3) ధర్మము వహించు జనుండు కృతార్థుడెయ్యెడన్.

(4) కార్య శూరులు నేడు కావాలోయ్.

**VI.** క్రింది పద్య భాగం ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు వ్రాయండి. **2 × 3 = 6**

(1) సహదేవుడెట్టి వాడు ?

(2) నందీశ్వరుడు రావణుణ్ణి ఎందుకు శపించాడు ?

(3) శ్మశానంలోని అభేద భావాన్ని తెలపండి.

(4) వేములవల్లి పేర్కొన్న వీరత్వాన్ని తెలపండి.

**VII.** ఈ క్రింది గద్యభాగం ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు వ్రాయండి. **2 × 3 = 6**

(1) అవహాస్యం గురించి సంక్షిప్తంగా వివరించండి.

(2) బొడ్డుచర్ల తిమ్మన గురించి వివరించండి.

(3) ద్విపద ప్రక్రియ ప్రాశస్త్యాన్ని గురించి తెలియచేయండి.

(4) 'ప్రాడిజీల' ను గురించి వివరించండి.

**VIII.** క్రింది ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు వ్రాయండి.
**(పాఠ్యాంశ కవులు/రచయితలు)** **2 × 3 = 6**

(1) తిక్కన గురించి వివరించండి.

(2) గుఱ్ఱం జాషువా రచనలను పేర్కొనండి.

(3) మునిమాణిక్యం నరసింహారావును గురించి వ్రాయండి.

(4) యస్వీ భుజంగరాయ శర్మ జీవిత విశేషాలను తెలుపండి.

**IX.** క్రింది వానిలో ఒక దానికి లేఖ వ్రాయండి. **1 × 5 = 5**

(1) బదిలీ పత్రం (టి.సి) గురించి విజ్ఞప్తి చేస్తూ కళాశాల ప్రధానాచార్యులు గారికి లేఖ వ్రాయండి.

(2) మీ విద్యాభ్యాసాన్ని గురించి తెలియజేస్తూ తల్లిదండ్రులకు లేఖ వ్రాయండి.

X. క్రింది పదాలలో నాల్గింటిని విడదీసి సంధి పేరు, సూత్రము వ్రాయండి. 4 × 3 = 12

| | | | |
|---|---|---|---|
| (1) గతమెంతో | (2) సూడిద పెట్టిన | (3) వేడుకెల్ల | (4) నీయనుజులు |
| (5) మునీంద్ర | (6) హితోక్తులు | (7) అష్టైశ్వర్యము | (8) అత్యంత |

XI. క్రింది పదాలలో నాల్గింటికి విగ్రహ వాక్యాలు రాసి, సమాసాల పేర్లు తెలపండి. 4 × 2 = 8

| | | | |
|---|---|---|---|
| (1) ఘనకీర్తి | (2) అభాగ్యము | (3) ధనాధిపుడు | (4) ధైర్యలత |
| (5) వేట కుక్కలు | (6) కాళిదాస భారవులు | (7) నల్దిక్కులు | (8) తుంగభద్రా నది |

XII. క్రింది పదాలలో ఐదింటికి పద దోషాలను సవరించి సరైన రూపాలు వ్రాయండి. 5 × 1 = 5

| | | | |
|---|---|---|---|
| (1) యెలుక | (2) ఎనక | (3) బేదం | (4) ఉచ్చారణ |
| (5) సనివారం | (6) క్రుష్ణుడు | (7) దృతం | (8) వూరు |
| (9) శబ్దం | (10) బోదన | | |

XIII. క్రింది ఆంగ్ల వాక్యాలను తెలుగు లోనికి అనువదించండి. 5 × 1 = 5

(1) Indian Constitution was written by Dr. B.R. Ambedker.
(2) Sardar Vallabhbhai Patel is the first Home-Minister of India.
(3) He speaks Telugu as well as English.
(4) Dams are built to reserve water.
(5) The Peacock is our National Bird.

XIV. క్రింది గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానమిమ్ము. 5 × 1 = 5

తెలుగు భాషకు ఆంధ్ర భాష, తెనుగు భాష అనే పేర్లు కూడా ఉన్నాయి. మన తెలుగు కవులు 'దేశ భాషలందు తెలుగు లెస్స' అని తెలుగును ప్రస్తుతించారు. తమిళ జాతీయ కవి సుబ్రహ్మణ్య భారతి మన తెలుగును 'సుందర తెలుంగు' అని కొనియాడారు. క్రీ.శ. 15 వ శతాబ్దపు ఇటలీ యాత్రికుడు నికోలో డి కాంటే తెలుగు భాషను 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్' అని ప్రశంసించాడు. తెలుగు అజంత భాష. కాబట్టి నాద సౌష్ఠవం కలిగి, సంగీతానికి అనుకూలంగా ఉంటుంది. ఈ విధంగా వేనోళ్ళ ప్రస్తుతించబడిన మధురమైన మన తెలుగు భాషను పర భాషా ప్రభావాలతో మన వారే చిన్న చూపు చూడడం చాలా దురదృష్టకర విషయం. తెలుగు భాషను రక్షించుకొని దానికి పూర్వ వైభవాన్ని తీసుకురావడం తెలుగువారందరి ప్రథమ కర్తవ్యం.

ప్రశ్నలు :

(1) నికోలో డి కాంటే ఎవరు ?

(2) తెలుగు భాషకు గల ఇతర పేర్లేవి ?

(3) తెలుగు భాషను నికోలో డి కాంటే ఏమని కీర్తించాడు ?

(4) 'సుందర తెలుంగు' అని తెలుగును ఎవరు ప్రశంసించారు ?

(5) తెలుగువారి ప్రథమ కర్తవ్యం ఏమిటి ?

**XV.** క్రింది ప్రశ్నలలో ఐదింటికి ఏక పద/ఏక వాక్య సమాధానాలు వ్రాయండి.

(పద్య భాగం నుండి) **5 × 1 = 5**

(1) త్రివిష్టపం అంటే ఏమిటి ?

(2) తిన్నని గ్రామం పేరేమిటి ?

(3) ఉత్తర రామాయణం ఎన్ని ఆశ్వాసాల కావ్యం ?

(4) నంది ఎవరి వాహనం ?

(5) 'శ్మశాన వాటి' పాఠ్యభాగ రచయిత ఎవరు ?

(6) 'చేయెత్తి జైకొట్టు తెలుగోడా' గేయం ఏ చిత్రంలో ఉంది ?

(7) 'రుధిర జ్యోతి' సంపుటి ఎవరి నేతృత్వంలో వెలువడింది ?

(8) 'ఒక విరోధి' ఎవరు ?

**XVI.** ఈ క్రింది ప్రశ్నలలో ఐదింటికి ఏక పద/ఏక వాక్య సమాధానాలు వ్రాయండి.

(గద్య భాగం నుండి) **5 × 1 = 5**

(1) 'కాంతం కథలు' రాసిందెవరు ?

(2) రామాయణంలో సంజీవి పర్వతాన్ని తెచ్చినది ఎవరు ?

(3) 'ఆంధ్ర షెల్లీ' అని ఎవరిని అంటారు ?

(4) రాయలవారి విజయనగరం ఏ నదీ తీరాన ఉంది ?

(5) కందుకూరిని గద్య తిక్కన అని ఎవరు శ్లాఘించారు ?

(6) పురుడు పోసుకున్న ఆడపడుచు ఏడాది లోపల మళ్ళీ దేన్ని చూడాలి ?

(7) చేమకూర వేంకట కవి రచించిన కావ్యం ఏది ?

(8) బాల మురళి ఎన్ని మేళ కర్తల మీద కీర్తనలు రాశాడు ?

---